VISALAANDHRA, VIJAYAWADA Phone 376

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 97] విజయవాడ • 9-7-1965 శుక్రవారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 00
మూడు మాసాలు	7 . 75	8 50
ఒక మాసం	2: 65	2. 90

వివాహాది శుభకార్యములకు మరియు పట్టుచీరలకు
మెహర్ క్లాత్ షాప్ మరియు రెడీమేడ్ విజయవాడ-2
వా॥ మాదేటి రామమోహనరావు & కం॥

కచ్ యుద్ధ విరమణ ఒప్పందం పట్ల "విచక్షణాయుత" సహకారం

భారత కమ్యూనిస్టుపార్టీ వైఖరిపై శ్రీ రాజేశ్వరరావు వివరణ

న్యూఢిల్లీ, జూలై 7

కచ్‌లో భారత - పాక్ యుద్ధవిరమణ ఒప్పందంపై భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఎనిమిదవ తేదీన ఒక ప్రకటన చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు నేడిక్కడి తెలిపారు.

శ్రీ రాజేశ్వరరావు నేటి సాయంత్ర ఇక్కడ పత్రికా విలేకరులతో సంభాషిస్తూ, పార్టీ కార్యవర్గం కచ్ యుద్ధవిరమణ ఒప్పందంపై చర్చ జరుపుతున్నదని. ఈ ఒప్పందానికి విదేశాలతో కూడిన సహకారం యివ్వగలదని తెలిపారు. తమ అభిప్రాయం ఒప్పందాన్ని ఖండించేందుకు ఉద్దేశించినదిగాదు అయిన స్పష్టీకరించారు.

కచ్ యుద్ధ విరమణపై నాలుగు గంటల పాటు కార్యవర్గం చర్చించింది. దీనిపై తిరిగి రేపు సాయంత్రంకూడ చర్చ కొనసాగుతుంది.

ఇటీవల కచ్ ప్రాంతంలో పర్యటించి వచ్చిన భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే విచేకిక సమర్పించిన అనంతరం యుద్ధ విరమణ ఒప్పందంపై కార్యవర్గం చర్చ జరుపుతుందని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

ఈ ఒప్పందంపై ప్రభుత్వాన్ని బేషరతుగా సమర్థిస్తూ పార్టీ పత్రిక "న్యూఏజ్"లో వచ్చిన వ్యాసం పట్ల కార్యవర్గం ఏ మాత్రమూ ఏకీభవించడంలేదని చెప్పారు. ఈ వ్యాసం వ్యక్తిగతంగా సంపాదకుడు రాసినదిగానీ, తనతో చర్చించి రాసినదిగానీకాదని ఆయన స్పష్టీకరించారు.

పాకిస్తాన్‌పట్ల వ్యవహరించిన విధానాన్ని శ్రీ రాజేశ్వరరావు ఇలా అన్నారు:

"సంపూర్ణంగా నిస్తరించ వేయాలనడానికి మేము వ్యతిరేకం. పాకిస్తాన్ భారతదేశంపై యుద్ధాన్ని రుద్దివేసిన సాంకేతిక యుద్ధానికి మేము వ్యతిరేకం. పాకిస్తాన్ ఏర్పడిన నాటి నుండీ భారతదేశంలో గిల్లికజ్జా పెట్టుకుంటూనే వున్నది. అయితే ఇదే యుద్ధానికి కారణం కారాదు."

"పాకిస్తాన్‌తో మన ప్రత్యేక సంబంధాల దృష్ట్యా ఏ భారతీయుడూ పాకిస్తాన్‌తో సాంకేతిక యుద్ధాన్ని కోరడు. భారతదేశ రక్షణను కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా బలపరుస్తున్నది." అని ఆయన అన్నారు.

ఒక విలేఖరి: భారతదేశానికి పాకిస్తాన్ ప్రధాన శత్రువు అన్న వైఖరిని మీ పార్టీ మారుతున్నదా?

జవాబు. మా పార్టీ ఎన్నడూ ఇలాంటి వైఖరిని తీసుకోలేదు. మా పార్టీ వైఖరికి సంబంధించినంతవరకూ బ్రిటిష్-అమెరికన్ సామ్రాజ్యవాదమే భారతదేశానికి ప్రథమ శత్రువు.

ప్రశ్న: బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదంతోపాటు చైనా సామ్రాజ్యవాదాన్ని మీరు జోడిస్తారా?

జవాబు: చైనా సామ్రాజ్యవాద దేశం కాదు. బ్రిటిష్ - అమెరికన్ సామ్రాజ్యవాదం లాగా చైనా భారతదేశాన్ని దోచుకొనడంలేదు. చైనా పాకిస్తాన్‌ను బలపరచడంద్వారా కేవలం తప్పు చేసింది మాత్రమే.

భారతదేశంపై పాక్ దూకుడును పాకిస్తాన్‌కు చైనా ఇస్తున్న మద్దతుపట్ల పోలీ కమ్యూనిస్టువార్టీ నాయకత్వం కిమ్మన్నా సిగా వున్న వైఖరిని ఆంధ్రదేశంలోని పోలీ కమ్యూనిస్టుపార్టీ డిటెక్యూలు అనేకమంది అమోదించలేదని తనకు తెలుసునని కూడా శ్రీరాజేశ్వరరావు ప్రకటించారు.

దేశ ఆహారపరిస్థితి

దేశ ఆహార పరిస్థితిపై కార్యవర్గం నేడు చర్చ ప్రారంభించింది. ఈ చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

ఆహార సమస్యపై శ్రీయుతులు రాజేశ్వరరావు యస్. కె. కృష్ణన్‌లు ఇటీవల కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో జరిపిన చర్చల వివరాలను నేటి సమావేశంలో తెలియజేశారు.

నల్లగొండ జిల్లాలో కిరోసిన్, డీసిల్ నూనెల కొరత

నల్లగొండ, జూలై 8

నల్లగొండజిల్లా అంతటా కిరోసిన్ సరఫరాలేక చాలా కటకటగావుంది. ఇంట్లో దీపాలు వెలిగించుకోవడానికి కిరోసిన్‌లేక ప్రజలు చాలా కటకట పడుతున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో డీసిల్ ఆయిల్ అత్యంతకాక బావులనుండి నీరుతోడే యింజన్లు మూలపడుతున్నవి. వ్యవసాయపు పనులకు చాలా అవరోధం యేర్పడుతూవుంది. (పి.వి)

కచ్ నుండి భారత్ సైన్యాల ఉపసంహరణ పూర్తి

న్యూఢిల్లీ, జూలై 8

కచ్‌రాజ్‌కోవ అగ్రగ్రేజీ స్థావరాల నుండి మన సైన్యాల ఉపసంహరణ పూర్తి అయిందని, రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఒప్పందం మేరకు అక్కడి తమ సైన్యాలను వెనుకకు రప్పించే పని యీ రోజుకో పూర్తి అవుతుందని పాకిస్థాన్ రేడియో నిన్న రాత్రి ప్రకటించింది.

అధికారి విశ్రాంతి మందిరంగా మారిన మందుల గది

హైదరాబాద్, జూలై 8

హైదరాబాద్‌లోని టీకా మందు తయారీ సంస్థలో మందుల నిలవకోసం తేటాయించబడిన ఒక గది, వేసవిలో చల్లగా వుంటుందనే వుద్దేశంతో తన విశ్రాంతి మందిరంగా మార్చివేసుకున్న ఒక అధికారిదయతం నేడిక్కడ వెల్లడయింది.

ప్రణాళిక నిర్వహణ విషయాలో అధికారుల నిర్లక్ష్యానికి ఒక ఉదాహరణగా ఆహారమంత్రి శ్రీ జంగారెడ్డి గారు యీ ఉదంతాన్ని నేడిక్కడ పత్రసంపేకు అధికారుల సమావేశంలో చెప్పారు.

ఉద్యోగులకు న్యాయం చేకూర్చటంలో ప్రభుత్వ వైఫల్యం

ఎ. పి. యస్. ఆర్. టి. సి యూనియన్ విమర్శ

హైదరాబాద్, జూలై 8

ప్రభుత్వోద్యోగులకు తాత్కాలికంగా పెంచిన కడుపుభత్యానికి, పెరిగిన ధరలకు ఎటువంటి పోలిక లేదని, ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేకూర్చటంలో విఫలమయినదని, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి వరు నేడొక తీర్మానంలో పేర్కొన్నది.

కార్యదర్శివర్య సమావేశం నిన్న జరిగింది.

ప్రభుత్వ సంస్థలు, కాలు క్రింద పనిచేసే ఉద్యోగుల సంఘాల కార్యాచరణ కమిటీ చేసిన విన్నపానికి అనుగుణంగా జూలై 9 వ తేదిన ప్రదర్శనలు, నిరసన జరపాలని నిర్ణయించింది.

ప్రభుత్వం పెంచిన కడుపుభత్యాన్ని ఎ పి యస్. ఆర్ టి సి. లోని కాంట్రాక్టు లేబర్‌కు వర్తింపచేయాలని కోరింది

ప్రభుత్వమూ, కార్పొరేషనూ, పరిస్థితుల తీవ్రతను గమనించి ఉద్యోగుల వేతనాలను పెంచాలని కోరింది.

1965-66 సంవత్సరానికి 24 గురు విద్యార్థులకిచ్చిన సీనియర్ ఫెలోషిప్ అవార్డు క్రింద నెలకు 500 రూపాయలు ఇవ్వాలని యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ నిర్ణయించింది.

ఆగస్టు 16-17 లలో ఢిల్లీలో కార్మికసంఘాల సభ

శ్రమజీవుల పోరాటాలను సంఘటిత పరచేందుకు సన్నాహాలు

న్యూఢిల్లీ, జూలై 8

ఆగస్టు 16-17 తేదీలలో అఖిలభారత స్థాయిలో కార్మికసంఘాల సభ జరిపి తక్షిణ సమస్యలపై 'భారత్‌బంద్" కార్యాచరణకుగల అవకాశాలను పరిశీలించాలని సోమవారంనాడు యిక్కడ జరిగిన రాష్ట్రీయ సంగ్రామసమితి సమావేశంలో తీర్మానించబడింది.

ఈ సమావేశానికి శ్రీ యస్. ఎ డాంగే నిరసకేంద్ర సంస్థల ఆధ్వర్యంలో జరిగి అధ్యక్షత వహించారు. హింద్‌మజ్దూర్ సభా యస్ ప్రతినిధి, సమితి సమావేశకర్త శ్రీ పెర్నాండెజ్ నివేదిక సమర్పించారు. మహాగుజరాత్ జనతా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఇందూలాల్ యాగ్నిక్, యు టెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తరపున శ్రీ ప్రకుల్‌చౌదరీ, రోడ్‌ట్రాన్స్‌పోర్టు ఉద్యోగుల జాతీయసమాఖ్య తరపున శ్రీ యస్. సుబ్రియాల్ యీ సమావేశానికి వచ్చారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను స్థానిక పోరాటాలద్వారా పీడితంగా ప్రతిఘటిస్తున్న కార్మికవర్గాన్ని అభినందిస్తూ మరో తీర్మానంద్వారా ఆమోదించబడింది.

ఎగుమతి సరకుల నాణ్యత

కలకత్తా, జూలై 7

650 కోట్ల రూపాయల విలువ చేసే వస్తువులను భారతదేశం ఎగుమతి చేయనున్నది. ఇందులోటా మాత్రం వుంచక ఈ వస్తువులను ఎగుమతికి పంపకెక్కించేముందు వాని నాణ్యతను జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందని తెలుస్తున్నది. ఇక్కడ సమావేశమైన ఎగుమతుల పరిశీలన కమిటీల తీర్మానాల సారం యీ పరిశీలన జరుగుతుందని తెలుస్తున్నది.

కడప జిల్లాలో వర్షాభావం

కడప, జూలై 8

కడపజిల్లాలో వర్షాలు లేనందున ఇంతవరకు బయలుదేరిన సస్యాలు ఎండిపోయే ప్రమాదం ఉందని కడప జిల్లా కలెక్టరు తెలియజేశారు. ఇంకొక్క వారంరోజులలో ఇదేవిధంగా చినుకుపడక పోతే చేలలో ఏమీ మిగలదని అన్నారు. ఇప్పుడు చల్లిన వరి, రాగులు, నువ్వులు, ప్రత్తి పెసలనగ మున్నగు సస్యాలు.

కడప కర్నూలు కాల్వలో నీటి ప్రవాహంలేదని కూడా కలెక్టరు చెప్పారు.

పంజాబ్-పాక్ సరిహద్దు స్తంభాలు

అమృతసర్, జూలై 7

పంజాబ్ - పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దు అంతటా గుర్తింపు స్తంభాలను యేర్పాటు చేసే విషయం భారత పాకిస్తాన్ దేశాల మధ్య నేడు ఒక ఒప్పందం కుదిరింది.

ఈ సరిహద్దులో మొత్తం నాలుగు వందల స్తంభాలు యేర్పాటు చేయవలసి వుంటుంది. ఈ పని వచ్చేనెల చివరివరకు పూర్తిఅవుతుందని అనుకుంటున్నారు.

కె.ఎల్.మహేంద్రప్రభృతులపై ఐఎన్‌టియుసి గుండాల దాడి

శాసన మండలి సభ్యులు మక్దుం ఖండన

హైదరాబాద్, జూలై 7

హైదరాబాద్ ప్రముఖ కార్మికనాయకులు శ్రీ కె యస్ మహేంద్ర, శ్రీ ఎ యస్. వెంకటస్వామిగార్లపై జూలై 5 వ తేదీన ఐ. యన్. టి. యు సి గుండాలు అమీర్‌పేటవద్ద దాడిచేసి చేయిచేసుకున్నారని, వారిపై ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకులు శ్రీ మక్దుం మొహియుద్దీన్ నేడు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ మొహియుద్దీన్ ప్రకటనలో ఇంకా ఇలా వుంది:

గతరెండు సంవత్సరాలుగా సంయుక్తరేషన్ హైదరాబాద్‌లో ఎ. పి. టి యు. సి. సభలకు విఘాతం కలిగిస్తున్నారు. ఒక దశాబ్దం యూనియన్ కార్యాలయం బోర్డును తగలబెట్టేసుకోవాడం. ఎ. పి. టి. యు సి. అనుచర కార్మికులని భయపెట్టడం జరుగుతూనేవుంది. ఈ సంఘ విద్రోహ శక్తులే గత నెలలో శ్రీ మహేంద్రను చుట్టుముట్టి దంపుతామని బెదిరించారు.

నూతనంగా పరిశ్రమలు మొదలవుతున్న సనత్ నగర్, రామచంద్రపురం ప్రాంతాలలో ఈ రాష్ట్ర గూండాలు ఎ.పి.టి యు.సి. సభ్యుల్ని కొంద రిని హత్యచేశారు

ఈ అన్ని సంఘటనల విషయాలలోనూ పోలీసులకు ప్రేక్షకునిపాత్ర వహించింది.

యూనియన్ మధ్యగల విభేదాలను ఇటువంటి దర్యలద్వారా ఎత్తిచూపి తమ్మ కాపాడుకోవడం గుండాల దర్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి.

ప్రవర్తనా నిబంధనావళిని ఐ యన్.టి. యు.సి ప్రతినిధులూకూడా సంతకాలు చేశారు ఇటువంటి దర్యలను వారు ఖండించాలి. అంతేకాదు ఈదుర్యర్యలకు పాల్పడినవారిపై చర్యతీసుకోవాలి

శాంతిభద్రతల రక్షణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

పాక్‌తో నిర్యుద్ధసంధికి భారత్ సంసిద్ధత

శాస్త్రి స్పష్టీకరణ

నాగపూర్, జూలై 7

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధి చేసుకోడానికి భారతదేశం సంసిద్ధంగా వుందంటూ ప్రధాని శాస్త్రి నేడిక్కడ పునరుద్ఘాటించారు. ఈ ప్రతిపాదనను ఏనాడో భారత మాజీప్రధాని నెహ్రూ చేశారు.

ఈ ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా ఇప్పటికీ పాకిస్తాన్‌ను భారతదేశం కోరుతూనే వున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ నిర్యుద్ధసంధి జరగాలు ఉభయ దేశాలకు అత్యంత శ్రేయోదాయకమని ఆయనన్నారు.

వివాదాలు అతిక్రమించి ఉండాలని మేము కోరుకుంటేనే ఆయన చెప్పారు.

పాక్‌తో యుద్ధాన్ని కాల్పుల విరమణ ఒప్పందాన్నిగురించి మాట్లాడుతూ, ఈ ఒప్పందంవల్ల దేశభద్రతకు నిర్మాణాత్మకమైన కడుగ్రత్తలు జరగవని ఆయన అన్నారు.

భారతదేశం కోరిన విధానానే యుద్ధానికి పుట్టిన మూలకారణాలను పారద్రోలి అంతర్జాతీయ, ఆసియా సమస్యలు పరిష్కారమయితే తప్ప శాంతి నెలకొనదని శ్రీ శాస్త్రి అన్నారు.

డొమినికన్‌లో తిరిగి కాల్పులు

సాంతో డొమింగో, జూలై 7

డొమినికన్ రాజధాని సాంతో డొమింగోలో ఈ రోజు అర్ధరాత్రి కర్ఫ్యూ కాలంలో విప్లవ సైన్యాలకు, అమెరికా రాజ్యాల సంస్థ సైనికులకు మధ్య తీవ్రంగా కాల్పులు జరిగాయి. ప్రాణ నష్టం జరిగినట్లు తెలియలేదు.

అమెరికా రాజ్యాల సంస్థకు చెందిన హోండురాస్ సైనికులు మొదట కాల్పులు జరిపారని విప్లవ సైనికులు తెలిపారు. కానీ సైన్యాలే మొదట కాల్పులు జరిపారని అమెరికా రాజ్యాల సంస్థ వారన్నారు.

తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయమై ఇంకా చర్చలు జరుగుతున్నాయి. కాల్పులవల్లనే మధ్య జరుగుతున్న చర్చలు ప్రస్తుతానికి స్థగితమయ్యాయి.

విప్లవ నేతల ఆధ్వర్యంలో తమ సమావేశాలు కొనసాగుతున్నాయని ఇరువైపుల సైనికులకు మధ్య కాల్పులు జరిగాయని హోండురాస్ సైనికులు కాల్పులు జరిపారని విప్లవ సైన్యాల కాల్పులు జరిపారని అమెరికా రాజ్యాల సంస్థ వారన్నారు.

విజయనగరం జూట్ మిల్లు లాకౌట్

కార్మికులను లొంగదీసే చర్యకు యజమానుల దురాగతం

విజయనగరం, జూలై 8

విజయనగరంలోని ఆరుగ్రూట్, జూట్ ఫ్యాక్టరీ యజమానులు తమ ఫ్యాక్టరీలో నేటి నుండి లాకౌట్ ప్రకటించారు.

వీరు కొద్దిరోజులుగా ఆక్రమ ఒప్పందాల సంతకాలు పెట్టించుకొనేటందుకు కార్మికులను ఒత్తిడిపెడుతూ వున్నారు. సంతకాలు చేయనివారికి వార్నింగ్‌షీట్లు యిస్తున్నారు. మేనేజిమెంటు జరుపుకున్న ఆక్రమాలకు విరసనగా కార్మికులు ప్రారంభించిన అందోళనకు అణచివేత చర్యకు యజమానులు యీ లాకౌట్ జరిపారు.

ముఖ్యమంత్రి ఇంటి ఎదుట వేయిమంది కార్మికులప్రదర్శన

సనత్‌నగర్ ప్రాంతంలో ఐ.ఎన్.టి.యు.సి. అనుచర గూండాల చర్యలకు నిరసనగా

హైదరాబాద్, జూలై 8

సనత్‌నగర్ ప్రాంతంలో ఐ. యన్. టి యు. సి. అనుచరుల గుండాగిరికి నిరసనగా 9 ఎ పి. టి యు. సి. అనుబంధ కార్మిక సంఘాలకు చెందిన వేయిమంది కార్మికులు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నివాస గృహం ముందు ప్రదర్శన జరిపారు.

సనత్‌నగర్, రామచంద్రపురం ప్రాంతంలో ఐ యన్. టి. యు. సి. అనుచర గుండాలు ఎ ఐ టి. యు. సి. సభ్యుల మీద జరుపు దాడులు జరుపుతూ, బెదిరించటం జరుగుతున్నది.

సనత్‌నగర్‌లో శాంతిభద్రతలు కాపాడవలసిందిగా కోరుతూ 15 కార్మిక సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రి ఆ సమయంలో లేనందున తర్వాత ఆయనను వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు కలుసుకొని పరిస్థితుల తీవ్రతను వివరించారు.

ముఖ్యమంత్రి ఇంటిముందు ప్రదర్శన జరుపుతూ ప్రదర్శనలు నినాదాలతో సనత్‌నగర్ దగ్గరకి వెళ్ళారు. అక్కడ శ్రీ మక్దూమ్ (గాంధీ యూనియన్ కార్యదర్శి) నిరాహార దీక్ష జరుపుతున్నారు.

పూలిపోయిన విషాదం

న్యూఢిల్లీ, జూలై 7

భారత సైన్యానికి సంబంధించిన ఒక విమానం పూంచ్ 12 కిలోమీటర్ల దూరంలో దగ్గర అనే గ్రామం దగ్గర కూలిపోయింది. ఇక్కడ నలుగురు సిబ్బంది మరణించారని ఇక్కడ సమాచారం వల్లనే తెలుస్తోంది.

విమానంలో సైనిక అధికారులు ఎవరూ లేరు. అతను విమానంలోకి ఎక్కి ప్రయాణం చేస్తున్నారు.

భుట్టో చైనా స్తుతి

రైరో, జూలై 7

"ఆగ్నేయాసియాను మింగి వేయటానికి సిద్ధపడుతున్న దూతలు కాదు. చైనా: ఉదార స్వభావంగల మహా బలవంతమైన దేశం అది" అని పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో చైనాను ప్రస్తుతించారు.

మీరూ ప్రమాదంనుండి బాలా కాలం చైనా దేశమేయుపిన కారణంగా అదేక్కడ ఒక పెద్ద భూతం అయినట్లు భావించటం జరిగింది. కాని ప్రస్తుతం చైనాకి ఒక పెద్ద భూతం" అని భుట్టో అన్నారు.

విలేకరులతో సమావేశంలో ప్రస్తావించి "ఏ యుద్ధమూ మొదలు కాలు కొనకపోయినా" అన్నారు.

పశ్చిమదేశాలతో సత్సంబంధాలు కలిగి వుండాలని, పాకిస్తాన్ కోరుకున్నా, ఇదివరకే యాను ఖండించబడలేదన్నారు.

సిమెంటు ఎరువుల బ్లాక్ మార్కెట్ దారు అరెస్టు

కళ్యాణ దుర్గంలో

కళ్యాణదుర్గం, జూలై 6

కళ్యాణదుర్గంలో ఎరువులు, సిమెంటు బ్లాక్ మార్కెటు చేస్తున్నాడనే అభియోగంపై రింగం తిమ్మన్న అనే వ్యక్తిని పి. ఐ. డి. శాఖవారు అరెస్టుచేసి నిర్బంధంలోఉంచారు. (పి.పి.)

ప్రపంచ యువజనోత్సవాలు

జకార్తాలో జరగాలని చైనా వాదన

పైరో, జూలై 7

ప్రపంచ యువజనోత్సవాలు సోవియట్‌లో జరుపాలని అల్జీరియా పది సంవత్సరాలుగా ఆహ్వానిస్తూవుంది. ఈ ఆహ్వానాన్ని అంగీకరించడంకూడా సమంజసమే. అయితే చైనా, ఇండోనేషియారాజధానిజకార్తాలో ఈ ఉత్సవాలను జరుపాలని పట్టుపడుతున్నది. అల్జీరియా అధ్యక్షులు బదవీచ్యుతి గావించబడ్డ తర్వాత, అల్జీర్స్‌లో జరుపాల్సిన ప్రపంచ యువజన ఉత్సవాలకి స్థలం మార్చి జరగాలని నిర్ణయించినప్పటికూడా అల్జీరియా తన ఆహ్వానాన్ని అందచేసింది హెల్సింకీలో జరిగే అంతర్జాతీయ సన్నాహక సంఘ సమావేశం యీ స్థల నిర్ణయం చేస్తుంది. చైనా మాత్రం జకార్తాలో యీ ప్రపంచ యువజనోత్సవాలు జరిపించాలని ప్రతిపాదిస్తున్నది. భారత ప్రభుత్వం కూడా సోవియట్‌లో జరపాలని అభిప్రాయపడుతున్నది.

కమ్యూనిస్టు దేశాలతో వాణిజ్య సంబంధాలు

అమెరికా ప్రయత్నం

జాన్‌సన్‌సిటీ-టెక్సాస్, జూలై 7

తూర్పు యూరప్ దేశాల వ్యాపార సంబంధాలను అభివృద్ధి పరచే అవకాశాలను పరిశీలించడానికి మాస్కో, తదితర కమ్యూనిస్టు దేశాల రాజధానులకు అమెరికా ఉన్నతస్థాయి బృందం ఒకటి వెళ్ళవచ్చునని టెక్సాస్ ప్రభుత్వం ప్రకటించింది.

బాల నటుడు కావలెను

భక్తిరస ప్రధానమైన తెలుగు పౌరాణిక చిత్రంలో ప్రధాన పాత్ర నటించుటకు 4 - 6 సం॥ల వయస్సు గలిగి, ఈ క్రింది అంశములు గల బాలుడుగాని, బాలికగాని కావలెను.

(1) అందమైన ముఖము, ఆకర్షణీయమైన కండ్లు.
(2) చక్కని ఉచ్చారణ.
(3) పాటలు యందు ఆసక్తి.

అట్టి బాల బాలికలు గల తల్లి దండ్రులు, పిల్లల ఫోటోలు నిల్చున్న పూర్తి ఫోటో ఒకటి, ముఖముగాని, బస్టుగాని, క్లోజప్‌లు (పెద్దవి) పంపుగా, ఈ దిగువ అడ్రసుకు వ్రాయగోరుచున్నాము.

మేము వ్రాసిన వారితో తప్ప యితరులతో యింటర్వ్యూలుగాని, ఉత్తర ప్రత్యుత్తరములు గాని జరుపబడవు.

ఏ. బి. యస్. స్టూడియోస్
పదవళని, మద్రాసు - 26

జూలై ఆఖరువారంలో రాష్ట్రశాసనసభ ఎదుట ఎన్.జి.వోల ప్రదర్శన

మద్రాసుతో సమానంగా అధిక ధరల ఎలవెన్సు పెంచని పక్షంలో

విజయవాడ, జూలై 8

ఎన్. జి. వో లకు యితర ఉద్యోగులకు ఆంధ్రప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక సహాయం మద్రాసు ప్రభుత్వం యిచ్చిన అధిక ధరల ఎలవెన్సుతో సమానంగా లేదనీ, అవిధంగా యివ్వని పక్షంలో జూలై ఆఖరు వారంలో రాష్ట్ర శాసనసభ ఎదుట పెద్ద ప్రదర్శన జరుపుతామని నే. 6 తేదీలలో ఇక్కడ జరిగిన రాష్ట్ర ఎన్. జి. వోల సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

ప్రభుత్వం తమ కనీస కోర్కెలను అంగీకరించనిచో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామనీ, అందుకు ధారంగానే ఈ ప్రదర్శనలు తలపెట్టామనీ సమావేశం ప్రకటించింది.

ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన అధికధరల ఎలవెన్సు ప్రకారం రు 5- రు 180 లోపు జీతము వచ్చేవారికి రు 5- రు 180 నుండి రు 300 వచ్చేవారికి. రు. 4 నుండి రు. 7/- మద్రాసుతో పోల్చి చూసుకుంటే తేడా ఉంటుందని సమావేశం స్పష్టం చేసింది.

ఇదిఇలాఉండగా మద్రాసుప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమానంగా తన రాష్ట్రంలోని ఎన్. జి. వోలకు మళ్ళీ అధికధరల ఎలవెన్సు యిచ్చిందనీ, దీనితో పోల్చితే యిచ్చుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిచ్చిన తాత్కాలిక సహాయం చాలా వెనుకబడి ఉంటుందని అన్నాడు.

అందుచేత తమ న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను తీవ్రపరుస్తామని సమావేశం తెలియజేసింది.

జూలై ఆఖరువారంలో రాష్ట్ర శాసనసభ ఎదుట ప్రదర్శనకు ప్రదర్శనలు జరపాలని నిర్ణయించారు.

సమావేశానికి రాష్ట్ర ఎన్. జి. వోలసంఘ [illegible]

వివిధ సమస్యలపై రష్యా - భారత్‌ల భావ సమైక్యత

సోవియట్ నాయకుల ఉద్ఘాటన

మాస్కో, జూలై 7

అనేక అంతర్జాతీయ సమస్యలపట్ల, శాంతియుత సహజీవనం, ఆసియ విదానాలవల్ల, సోవియట్-భారతదేశాలు తమ సాన్నిహిత్యాన్ని కలిగివున్నాయనే విషయాన్ని కేంద్రమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థంచేసిన విందుసమయంలో సోవియట్ నాయకులు నొక్కి వక్కాణించారు.

శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం సోవియట్ సాంస్కృతిక శాఖ మంత్రిణి ఫర్త్సేవా ఇచ్చిన విందులు రష్యా సహకార, వ్యాపార శాఖామంత్రి మెసిమ్‌లేస్కీ, విదేశాంగ శాఖ ఉపమంత్రి పిదుమిన్, భారత రాయబారి శ్రీ టి యన్. కౌల్ హాజరయ్యారు.

ఫర్త్సేవా శ్రీమతి ఇందిరా గాంధిని ప్రశంసిస్తూ స్వాగతం పలికారు.

సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి పిదుమిన్ దూత్యాలు భారతదేశం అనుసరిస్తున్న విధానాన్ని అనుసరిస్తున్నందుకు అభినందించారు. ఆఫ్రికా, ఆసియా దేశాల మహాసభలో సోవియట్ ప్రాధాన్యతను ప్రతిపాదనను ముందుకు తెచ్చినవిషయం భారత ప్రభుత్వం పట్ల ఆయన కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

సోవియట్ - భారత దేశాలమధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధిపొందుతున్నాయని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

ఆసియ నేడిక్కడనుండి మంగోలియాకు వెళ్ళుతున్నారు.

ప్రసంగంలో పెద్ద హైడ్రో ఎలక్ట్రిక్ కేంద్రాలలో ఒకటైన (బ్రత్స్క్ లోని (సైబీరియా) హైడ్రో ఎలక్ట్రిక్ కేంద్రాన్ని ఆమె సందర్శిస్తారు.

పాక్‌తో నిర్యుద్ధసంధికి భారత్ సంసిద్ధత

శాస్త్రి స్పష్టీకరణ

నాగపూర్, జూలై 7

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధి చేసుకోడానికి భారతదేశం సంసిద్ధంగా వుందంటూ ప్రధాని శాస్త్రి నేడిక్కడ పునరుద్ఘాటించారు. ఈ ప్రతిపాదనను ఏనాడో భారత మాజీప్రధాని నెహ్రూ చేశారు.

ఈ ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా ఇప్పటికీ పాకిస్తాన్‌ను భారతదేశం కోరుతూనే వున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ నిర్యుద్ధసంధి జరగటం ఉభయ దేశాలకు అత్యంత శ్రేయోదాయకమని ఆయనన్నారు.

వివాదాలు అతిక్రమించి ఉండాలని మేము కోరుకుంటేనే ఆయన చెప్పారు.

పాక్‌తో యుద్ధాన్ని కాల్పుల విరమణ ఒప్పందాన్నిగురించి మాట్లాడుతూ, ఈ ఒప్పందంవల్ల దేశభద్రతకు నిర్మాణాత్మకమైన కడుగ్రత్తలు జరగవని ఆయన అన్నారు.

భారతదేశం కోరిన విధానానే యుద్ధానికి పుట్టిన మూలకారణాలను పారద్రోలి అంతర్జాతీయ, ఆసియా సమస్యలు పరిష్కారమయితే తప్ప శాంతి నెలకొనదని శ్రీ శాస్త్రి అన్నారు.

ఆఫ్రో ఏషియన్ సదస్సు

అల్జీరియా, జూలై 7

ఆఫ్రో ఏషియన్ సదస్సు ఆగస్టు 5 నుండి 13 వరకు అల్జీరియా రాజధాని అల్జీర్స్‌లో జరుగుతుందని అల్జీరియా అధ్యక్షుడు బౌమెడియన్ ప్రకటించారు.

ఆఫ్రో ఏషియన్ సదస్సు

అల్జీరియా, జూలై 7

ఆఫ్రో ఏషియన్ సదస్సు ఆగస్టు 5 నుండి 13 వరకు అల్జీరియా రాజధాని అల్జీర్స్‌లో జరుగుతుందని అల్జీరియా అధ్యక్షుడు బౌమెడియన్ ప్రకటించారు.

విశాలాంధ్ర

సోవియట్ వ్యతిరేక, స్వార్థపర వర్గాలు

దేశ రక్షణ కృషికి, పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ప్రజలే తగినంతగా సహకరించడం లేదని, కాంగ్రెసు మంత్రులు ఉద్ఘాటనలు చేయనిరోజులేదు. కాని వాస్తవం పరిశీలిస్తే, పై రెండు రంగాలలోనూ అనుగుడుసునా ఆటంకాలు కన్పిస్తూ, దేశ పురోగతిని ధ్వంసం చేస్తున్న వర్గాలు కేంద్ర ప్రభుత్వంలోనూ అధికార బృందంలోనూ హెచ్చుగా ఉన్నారని విదిత మౌతుంది.

భారత దేశ రక్షణకు సబ్ మెరీన్లు అవసరమని సర్వత్రా అంగీకరించిన విషయం అధునికమైన సబ్ మెరీన్లతో పాటు నిపుణులకు తరిఫీదు సైతం ఇవ్వటానికి రెండేండ్లుగా సోవియట్ సంసిద్ధత వ్యక్తం చేసూ ఉన్నది. ఇంతవరకూ ఎన్నో ప్రతినిధివర్గాలు మాస్కో వెళ్ళాయి వచ్చాయి కాని ఒప్పందంపై సంతకాలు మాత్రం జరగలేదు.

ఒక పారదర్శకం సబ్ మెరీన్‌ను ఇస్తానంటూ బ్రిటన్ ప్రతిదిపాకబురు పెడుతున్నది. ఆ కబురుతో భారత ప్రభుత్వం మాస్కోతో జరిపే చర్చలకు కళ్ళెం వేస్తున్నది.

తాజావార్తల ననుసరించి సోవియటు యూనియన్ నాలుగు సబ్ మెరీన్లను, తదితర నౌకాపరికరాలను ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. భారత ప్రభుత్వం ఈ సహాయాన్ని స్వీకరించటానికికూడా సిద్ధంగా ఉన్నదట. కాని ఇక్కడ ఒక పెద్ద హంసపాదు ఉంది.

"ఓబిరాన్ తరహా సబ్ మెరీన్‌ను ఇస్తానని గత అక్టోబరులో బ్రిటన్ చేసిన వాగ్దానం త్వరగా అమలుజరగని పక్షంలో మాత్రమే సోవియటు సహాయాన్ని భారత ప్రభుత్వం స్వీకరిస్తుందట.

ఈ విధంగా ఏండతరబడి బేరాలు చేస్తూ, హంస పాదులు పెడుతూ దేశ రక్షణ కత్యవసర మయిన సబ్ మెరీన్లు కొనుగోలును వాయిదా వేస్తున్న భారత ప్రభుత్వ వర్గాలకు దేశ రక్షణపట్ల ఏమైనా శ్రద్ధ ఉన్నదా? బ్రిటన్‌కు ఎక్కడ కోపం వస్తుందో! ననే సంశయమేతప్ప దేశప్రయోజనాల రక్షణ ప్రభుత్వ కర్తవ్యమనెగుర్తింపు ఉన్నదా?

ఈ జాప్యం దేశరక్షణపట్ల విద్రోహచర్యతో సమానంకాదా?

దేశ రక్షణ కవసరమైన తేలిక రకం టాంకుల విషయంలోనూ ఇదే రకమైన జాప్యం జరుగుతున్నది. భారత ప్రభుత్వం తలపెట్టిన తేలిక రకం టాంకుల తయారీ పథకం ముందుకు సాగటం లేదు. ఫ్రెంచి, బ్రిటన్ దేశాల నుండి తేలిక రకం టాంకుల దిగుమతికై జరుగుతున్న చర్చలు ఫలప్రదం కాలేదు. సోవియట్ కొన్ని తేలిక రకం టాంకులను ఇప్పటికే భారత దేశానికి సప్లయి చేసింది. మరింతగా సప్లయి చేయటానికి సంసిద్ధత వ్యక్తం చసింది అయినా ఈ విషయంపై ఇంతవరకు ఒప్పందం కుదరలేదు.

కరుగుగట్టిన, సోవియట్ వ్యతిరేక వర్గాలు కొన్ని కేంద్రంలో కీలక స్థానాల నాక్రమించుకొని, అడుగడుగునా దేశరక్షణ కృషికి అడ్డుతగులుతున్నారని సుస్పష్టం

భారత దేశానికి సోవియట్ ఇప్పటికే మిగ్ విమానాలను సప్లయి చేస్తున్నది. మిగ్ విమానాల తయారీ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నది. మనపారిశ్రామికాభివృద్ధికి సోవియట్ చేస్తున్న సహాయం అపారం. కీలక పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో నిర్మించుట మాత్రమేకాక, పరిశ్రమలనిర్మాణంలో భారతీయులకే తరిఫీదు నిచ్చి, భారత దేశం తనకాళ్ళపై తాను నిలబడేటట్లు చేయటానికి సోవియట్ కృషిచేస్తున్నది.

ధర్మల్ విద్యుద్యంత్రాల తయారీలో భారతీయులకు శిక్షణ ఇవ్వటానికి సోవియట్ ఇటీవల చేసుకున్న ఒప్పందం ఎంతో ప్రధానమైనది. భారత పారిశ్రామికాభివృద్ధిని హృదయపూర్వకంగా కాంక్షించే వర్గాలన్నీ ఈ ఒప్పందాన్ని ప్రశంసించిన విషయం గమనార్హం.

ఇంతగా భారతదేశానికి సహాయం చేస్తున్న సోవియట్ సహాయాన్ని హృదయపూర్వకంగా స్వీకరించడానికి జనులు, అడుగుడుగునా వేపిలు పెడుతూ ఏండ్లతరబడి జాప్యం చేస్తున్నవర్గాలు జాతిప్రయోజనాలకే ద్రోహం చేస్తున్నాయి. కేంద్రంలో కీలకస్థానాల నాక్రమించుకుని, చీడపురుగుల వలె దేశభవిష్యత్తుకు భంగం కలిగిస్తున్నాయి.

సోవియట్ వ్యతిరేకతతో పాటు గుత్తవర్గాలపట్ల పక్షపాతం కూడా ఈ వర్గాల ప్రత్యేకత. ప్రభుత్వరంగంలోని పరిశ్రమలను ప్రయివేటు గుత్తపెట్టుబడిదారులకు ఎలా దఖలు పరచవలెనా అనేదే వీరి యత్నం అనేక సందర్భాలలో వీరి కుట్రలు ఫలిస్తున్నాయి.

చౌకధరలకు చిన్నకార్లను తయారు చేసే పరిశ్రమను ప్రభుత్వ రంగంలో స్థాపించాలని ఎంతో కాలంగా ఆశా పడుతున్నది. ఈ పథకం నెరవేరటం కార్ల పరిశ్రమకో గుత్తాధికారం కలిగిన కొన్ని పెట్టుబడిదారీ కుటుంబాలకు, ముఖ్యంగా టాటా, కంపెనీకి కంటకప్రాయమైంది. ఎలాగైనా ఈ పథకానికి ధ్వంసంచేయాలని వారు రెండేండ్లుగా కుట్ర పన్నుతున్నారు.

వీరికుట్రలు ఫలించాయి. ప్రణాళికా సంఘం చేసిన నిర్ణయం ప్రకారం ఈ చిన్నకార్ల పథకం బుట్టదాఖలైంది. విదేశీ కొరత అనే సాకుతో ఈ భ్రూణహత్య జరిగింది.

ప్రయివేటు గుత్త పెట్టుబడుదారులకు లైసెన్సులిచ్చేటప్పుడు, ప్రభుత్వానికి విదేశీ మారకం కొరత కనిపించదు. దుక్కఇనుము ఫ్యాక్టరీని, ఒకమిశ్రమలోహ కర్మాగారాన్ని నిర్మించేందుకు బిరా కంపెనీకి ఇటీవలనే కేంద్రం లైసెన్సు ఇచ్చింది. ఇంకా ఎన్నో లైసెన్సులను గుత్తపెట్టుబడిదారులకు భారాదత్తంచేస్తున్నది. ఆనందర్భాలలో కనిపించని విదేశీ మారకం కొరత చిన్నకార్ల పథకం సందర్భంలో మాత్రమే ఎందుకు రావాలి?

ప్రపంచ బ్యాంకు, భారత సహాయకబృందాలు, ఈ చిన్నకార్ల పథకాన్ని వ్యతిరేకించాయని, అందుకే ప్రణాళికా సంఘం ఈ పథకాన్ని వదులుకున్నదని వార్తలు తెలుపుతున్నాయి

దేశీయ, విదేశీయ గుత్తపెట్టుబడిదారుల ఒత్తిడికి లొంగి, ప్రభుత్వ రంగంలో తలపెట్టిన ప్రయోజనకరమైన పథకాన్ని కేంద్రం విసర్జించటం అత్యంత అవమానకరం.

రాజస్థానులో ప్రభుత్వ రంగంలో నిర్మించ తలపెట్టిన తుక్కునాగపు పోత కర్మాగారానికి రేపేండుగా కేంద్రం అనుమతించక ఒకగుత్తపెట్టుబడిదారీ కుటుంబానికి ఆ ప్రాజెక్టును అప్పచెయవలసిందిగా రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడితెస్తున్నట్టుహూతా తెలుస్తున్నది.

ఇటీ ఉదాహరణలు ఎన్నైనా ఇవ్వవచ్చు.

గుత్తపెటుబడిదారీవర్గం ఏజంట్లుగా వ్యవహరిస్తూ ఇటు ప్రభుత్వరంగ విస్తరణకూ, అటుసోవియట్ సహాయం ద్వారా దేశరక్షణ కృషి పెంపుదలకు అడ్డుతగులుతున్న స్వార్థపర వర్గాలు, దేశాభివృద్ధికి అంతశ్శత్రువులు.

ఈ అంతశ్శత్రువుల ప్రాబల్యం నిర్మూలన కానిదే, దేశ పురోగతి సాధ్యం కాదు.

పోటీ కమ్యూనిస్టుపార్టీ వారి నిజస్వరూపం

మల్కిపురం, జూలై 7

ఊడుగోదావరిజిల్లా రాజోలు తాలూకా మల్కిపురం గ్రామపంచాయతీకి యిటీవల జరిగిన సాధారణ సమావేశంలో ఈ గ్రామంలో ప్రభుత్వ భూమిలో వేసుకొన్న 14 పూరి గుడిసెల భూమిని అందులో నివసిస్తున్న పేదరైతు హరిజనులకు పట్టాల నివ్వవలసిందిగా తూర్పు గోదావరిజిల్లా కలెక్టరును, ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించింది.

పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీగేదెల వీరప్రకాశరావుగారిచే ఈ తీర్మానం ప్రతిపాదించబడింది.

పేదప్రజల శ్రేయస్సుకొరకు కృషి జేయటానికే పంచాయతీలోకి వచ్చినట్లూ ప్రచారం గావించుకొన్న శ్రీ కోళ్ళపరసింహస్వామిగారు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయలేదు. వీరిని పోటీ కమ్యూనిస్టు పార్టీవారు పంచాయతీ ఎన్నికలలో బలపర్చి నిలిపినారు. పోటీపార్టీవారి ప్రతిపాదనకు అభ్యర్థిగాహూడా వీరినే ఎంచుకున్నారు.

ఈ తీర్మానంపై శ్రీ నరసింహస్వామిగారు తీసుకొన్న వైఖరి గ్రామంలో పేదప్రజలు, ముఖ్యంగా ఆ వార్డు ప్రజలు అసంతృప్తికి కారణమయింది. పోటీ పార్టీవారు కమ్యూనిస్టుపార్టీపై సాగించిన నిందాప్రచారం అర్థరహితమని వారు అనుచరులు కూడా గుర్తించక తప్పలేదు.

బౌమిదిన్ ముఠా అభివృద్ధి నిరోధక స్వభావం

ఈ ముఠా పరిపాలనకు వ్యతిరేకంగా రోజు రోజుకూ తీవ్రమౌతున్న ప్రజాప్రతిఘటన

ఆల్జీరియాలో బెన్‌బెల్లాను చెరబట్టి ఎఫ్. ఎల్. ఎన్. (జాతీయవిముక్తి సంఘటన) పోలిట్ బ్యూరో నుంచి అధికారాన్ని స్వాధీన పరచుకొన్న బౌమిదిన్ ముఠా వారి విప్లవ సమితి విజయోత్సవం ఆంతకంతకు స్పష్టం అవుతూంది. బౌమిదిన్ ప్రకటించిన విప్లవ సమితిలోని చేస్తు మితవాదులుగా పేరు పడ్డవారే బెన్‌బెల్లా అనుసరిస్తున్న సోషలిస్టు పద్ధతులను ఇస్లామ్ మతం పేరిట వ్యతిరేకిస్తున్నవారే దాలమంది

ఎఫ్. ఎల్. ఎన్. పొలిట్ బ్యూరోలోనూ, కేంద్ర కమిటీలోనూ ఈ బౌమిదిన్ ముఠా ఎప్పుడూ బెన్‌బెలా సోషలిస్టు కార్యకలాపాలను ప్రశంసిస్తూనే వుంది. పరిణామగా ఎఫ్. ఎల్ ఎన్ విధాన ప్రకటనలూ ప్రమత్వ దర్యలూ రాజీ ధోరణిగానే వుండేవి. ఆ విధంగా రాజీపడిన ఫలితంగా బెన్‌బెల్లాను అతివాదుల వ్యతిరేకింద సాగాయి.

కాని ఇటీవల బెన్‌బెల్లా అభివృద్ధి నిరోధకుల ఎత్తుగడలో గట్టిగా నిలబడుతూ, అనాదులను సన్నిహితం చేసుకో ప్రయత్నిస్తున్నాడు. అనుదారాల క్రితం కోషలిస్టు సంస్కరణలను త్వరితంగా ప్రవేశ పెట్టడానికి అనుకూలపడడానికి ఎఫ్. ఎల్. ఎన్. కేంద్ర కమిటీ కొన్ని దర్యలు తీసుకొంది.

జాతీయకరణను, సహకార సంస్థల విస్తరణను వ్యతిరేకించే మంత్రులను తొలగించి, మంత్రిమండలిని పునర్నిర్మించాలని బెన్‌బెలా ఆలోచించ సాగాడు.

ప్రజా సైన్యాన్ని ఒకవానిని ఏర్పరచి, సైన్యానికి వస్తుతంగల విశేషాధికారాలు తగిలించాలనికూడా బెన్ బెల్లా ఆలోచించ సాగాడు.

ఈ మార్పులుజరిగితే తనకున్న ప్రాబల్యం కాస్తా హరించిపోతుందనే భయంతో ముందుగానే బౌమిదిన్ సైనిక తిరుగుబాటు చేశాడని వాదించబడుతున్నది

ఆల్జీరియన్ సోషలిజం యొక్క మూలసూత్రాలను పాటిస్తామనీ, అలీయా ప్రణాళికను అమలు జరుపుతామనీ బౌమిదిన్ ముఠా చెప్పేదంతా బూటకం. సోషలిస్టు భావాలకు పట్టంలో విశేషాధికారమూనా లుండడంచేత బౌమిదిన్ ముఠా ఇలా పైకి అమాయాన్ని ప్రకటిస్తూంటే తప్ప వేరుకాదు.

ఈ తిరుగుబాటుదారుల నిస్తాత ప్రవక్త ఒకుర్ ఖొజెగాన్ దర్శితయాన్ తో ఈ విషయం అర్థం అవుతుంది. ఈ ఒకుర్ ఒకప్పుడు కమ్యూనిస్టు కాని, పార్టీ నుంచి బహిష్కరింపబడ్డాడు. ఇస్లాం మతవాది అయ్యాడు. ప్రస్తుతం దానితోపాటు చైనావారి గుయత్వం క్రింద తీవ్ర విప్లవవాదాలాన్ని ఒక వక్క గుప్పిస్తూ మరొకవక్క సోషలిజాన్ని వ్యతిరేకించే అభివృద్ధి నిరోధకులను సమర్థిస్తున్నాడు.

ఈ మాదిరి తీవ్రవిప్లవ కాయలతో కూడిన ఆల్జీరియను విద్రోహ శక్తుల తిరుగుబాటును ఎదుర్కొనడం విశేషార్థకరంగా కొనసాగుతుంటే లేదు. పాశ్చాత్య రాజ్యాలు ఆశాలిప్త అయిన అయూబ్‌ఖాన్‌ను అరెస్టు చేసుకోగలవారికో పెద్ద సమస్యకాదని బౌమిదిన్ ముఠాను ఎదుర్కొనేందుకు సన్నాహాలు చేసుకొంటున్న రహస్య ప్రభుత్వ నాయకులు అంటున్నారు

బౌమిదిన్ వ్యతిరేక పోరాటంలో తామిచ్చిన రెండు ఎఱుపులు సాధించామని వారు సంతృప్తి కనబడుతున్నారు.

ఆ పోలిసియా రాజ్యాంతపన వాయిదా పడడం బౌమిదిన్‌కు పెద్ద అవమానం అనడమూ సందేహంలేదు. ఆ సభే జరిగివుంటే బౌమిదిన్ ముఠావారి తిరుగుబాటును, వారి నూతన ప్రభుత్వానికి అంతర్జాతీయ గుర్తింపు లభించివుండేదే అయ్యేది.

ఆఫ్రికా-ఆసియా రాజ్యాల మహాసభను వాయిదా వేయాలని ఆఫ్రికా రాజ్యాలు ముఖ్యంగా నహేరూ ఎత్తారికి దక్షిణాన వున్న రాజ్యాలు కోరడమూ, కామన్వెల్త్ రాజ్యాలు కూడా కోరడముతో ఆల్జీరియా కూడా అంగీకరించక తీరింపకాడు

ఆ సమావేశానికి వచ్చిన ప్రతినిధులు ముందు ఆల్జీరియాను ప్రజాప్రతినిధిసమూహపరిశీలనలు జరిగాయి. వారిని అణచడం వేయడంతో బౌమిదిన్ ముఠా విజయోత్సవంతో ఇయ్యట పడింది. ఆఫ్రో-ఆసియా మహాసభకు వచ్చిన ఏడేడు ప్రతినిధులు తమ తమ దేశాలకు వెళ్ళిపోయేవరకూ రహస్య ప్రభుత్వ కాయలు తమ శక్తులను కూడగట్టుకుంటూ నిర్మాణముకు అవుతున్నట్లు చెప్పబడుతూంది.

వారు రెండు కోరికలమీద ప్రతిఘటనను నిర్మించగలరని చెప్పబడుతూంది.

నూతన ప్రభుత్వ ఏర్పాటినకు ఇంతవరకు జాతీయ ఎసెంబ్లీని సమావేశపరచలేదు. దానిని ప్రజలెన్నుకొన్నారు. దానిని సమావేశపరచాలి.

రెండోది ఆల్జీరియా రాజ్యాంగబద్ధమే అనదగిన అల్జీరియా ప్రజాశాసనాలలోని విజయధనమేరకు బెన్‌బెలాను, ఆయన అనుచరులను విచారణకు తేవాలి.

కార్మికులు కర్షకులు తమకు అనువర్తనుగా పుండేటట్టు ప్రయత్నం చేసేందుకై నూతన ప్రభుత్వం చేసిన ప్రయత్నాలన్నీ ఫలమైనాయి. సైన్యదళాలపై ముందుజరిగిన ఈ సమావేశాలు దాలవానిలో ఆల్జీరియన్ సోషలిజమూలసూత్రాలమేత పద్ధతిని ప్రకటించబడింది. కార్మిక - కర్షక సమితులే సోషలిజానికి ఆల్జీరియా మారంగా ప్రకటించబడినాయి ఆల్జీరియా ప్రజాశాసనాలు పద్ధతిని పునరుద్ఘాటించబడింది.

ఈ విధంగా బౌమిదిన్ ముఠా అంతర్జాతీయుగానూ, జాతీయంగానూ ప్రతిపక్షపు కోల్పోవడమే కాదు స్వదేశంలో దాని విధానాలకు తీవ్ర ప్రతిఘటన పెరుగుతూంది.

గొల్కొండలో కాంతి ధ్వనిసమ్మేళన ప్రదర్శన

రాష్ట్రసమాచారశాఖ పథకం

హైదరాబాద్, జూలై 7

న్యూఢిల్లీలోని లాల్‌ఖిలాలో వెలువ ప్రదర్శన పొందిన "కాంతి-ధ్వని సమ్మేళన" ప్రదర్శనాన్ని, చరిత్ర ప్రసిద్ధమైన గోలుకొండ కోటలో గూడా చేయాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ డైరెక్టరు శ్రీ రామచంద్రారావుగారు నేడిక్కడ తెలియజేశారు

ఈ ప్రదర్శనను మున్ముందు నగరంలోని యితర చారిత్రక ప్రదేశాలకుకూడా విస్తరించ గలమని ఆయన చెప్పారు

1673 వ సంవత్సరంలో ఔరంగజేబ్ దండయాత్రకు గురై పతనం చెందేవరకూ అపారమైన వైభవాన్ని అనుభవించిన గోల్కొండ కోట యీ ప్రదర్శనకు చాలా అనువైనదని భావిస్తున్నామని ఆయన చెప్పారు.

ప్రభుత్వ పరిశ్రమల కార్మిక సదస్సు

జూలై 11న హైదరాబాద్‌లో

హైదరాబాద్ జూలై 8

ప్రభుత్వశాఖల క్రింద పనిచేసే ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యవర్గ సమితి ఆధ్వర్యాన జూలై 11 వ తేదీ (ఆదివారం) నాడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు జరుగుతుంది

సుల్తాన్‌బజార్‌లోని మెడికల్ ఆఫీసర్ యేషన్ హాలులో పాయంత్రం 3 గంటలకు ఈసదస్సు ప్రారంభమవుతుంది సదస్సుప్రారంభోపన్యాసం శ్రీ బి. యస్. మహదేవ్‌సింగ్ అధ్యక్షతన ఆహ్వానసంఘం ఏర్పడింది. ఈ సదస్సుకు శ్రీ మద్దూ మోహనుద్దీన్ అధ్యక్షత వహిస్తారు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో కందకాల త్రవ్వకం

భారతప్రభుత్వ నిరసన

న్యూఢిల్లీ, జూలై 7

విదంధనలకు వ్యతిరేకంగా తూర్పు పాకిస్తాన్ పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో భారతకి 150 గజాల దూరంలోనే పాకిస్తాన్ రైఫిల్ దళాలు కందకాలు తవ్వుతున్నందుకు భారత ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలియజేసింది.

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు పాకిస్తున్న క్యాంపు దర్శనలను భారత ప్రభుత్వం ఒకలేఖద్వారా పాకిస్తాన్ హైకమిషనర్ దృష్టికి తెచ్చి, ఆ చెలరేగిన తిరిగి పూర్వస్థితికి రావలసిందిగా ఆ లేఖలో కోరింది.

జూలై 1 న భారత ప్రభుత్వం పాక్ హైకమిషనర్‌కి పంపిన మరో లేఖలో సరిహద్దులో 150 గజాలలోనేవున్న రైఫిల్ దళాలను అప్పటికంటే తొలగించుటకు అవసరమైన ఆదేశాలను ఆక్కడికివంపిందవలసిందిగా కూడా కోరినట్లు నేడిందిన సమాచారం తెలియజేస్తోంది.

పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లాలోని పాకిస్తాన్ గ్రామాలైన ఫకీర్‌గంజ్‌లోను, పంతాన గ్రామానికి ఎదురుగుండా వున్న దిమోగార్‌లోను పాకిస్తాన్ రైఫిల్ దళాలు సరిహద్దులకు 150 గజాలదూరంలోనే పెద్ద చీలికత్రవ్వటం కూడా ఆలేఖలో తెలియ జేశారు. సరిహద్దులో రైఫిల్ దళాలు మోహరించే విధం, ఆ చీలికత్రవ్వడం నిబంధనలకు విరుద్ధమని కూడా ఆ నిరసనలేఖ తెలియజేశారు

బెర్లిన్‌లో భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

బెర్లిన్ జూలై 7

భారత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి త్యాగి కార్యదర్శి శ్రీ కె. దండ నాయక్ త్యాగి క్రియయుడు ఆర్.సి. నిస్తా కె సి నిస్తాలతో కూడిన పార్లమెంటరీ ప్రతినిధి వర్గం నేడు తూర్పు జర్మనీ రాజధాని బెర్లిన్‌చేరింది.

50 లక్షల యకరాల భూమి రైతులకు పంపిణీ

విముక్త ప్రాంతంలో వియత్నాంగ్ అమలుజరిపిన సంస్కరణలపై 'ప్రావ్దా' ప్రకటన

మాస్కో, జూలై 7

దక్షిణ వియత్నాంలో వున్న అమెరికా తొత్తుల, ద్రోహుల నుండి వియత్నాంగ్ దళాలు స్వాధీన పరచుకొన్న 20 లక్షల హెక్టర్ భూమిని 2½ యకరాలు ఒక హెక్టరు చొప్పున రైతులకు పంపిణీ చేశారని 'ప్రావ్దా' ప్రత్యేక విలేకరి విన్నవించాడు.

వియత్నాంగ్ దళాలు విముక్తిచేసిన గ్రామాల రైతులు వీటిని స్వాధీనం చేసుకొంటారు. 5 లక్షలమంది రైతులతోకూడిన 20 వేల సహకార సంస్థలను వియత్నాంగ్ దళాలు యేర్పాటు చేశాయి వీరు సమిష్టిగా పని చేయడానికీ వీలుగా ఈవిధంగానూ పాటుపడుతూ దక్షిణవియత్నాంలో ధాన్యాగారమైనవామోగ్ ప్రాంతంలోవున్న సారవంతమైన భూమిలో మూడు వంతులు ఈ విధంగా పనిచేయడం జరిగింది. అమెరికా తొత్తులుగానూ, విద్రోహులుగానూ పరిగణింపబడిన కొంతమంది భూస్వాములదగ్గరనుండి మాత్రం యిలాంటి భూమి స్వాధీనం చేసుకోబడలేదు.

1960 సంవత్సరం నుండి వియత్‌కాంగ్ దళాల స్వాధీనం క్రింద వున్న ఒక గ్రామం నుండి 'ప్రావ్దా' విలేకరి ఈ విషయాన్ని తెలియజేస్తున్నాడు. దక్షిణ వియత్నాం ప్రభుత్వంతో తగినట్టు సహకరించిన ఫ్రెంచి భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకొనే విషయాన్ని ప్రస్తుతం ఈ గ్రామ కమిటీ పర్యించుకుంటున్నదని ఈ విలేకరి వ్రాస్తున్నాడు. రైతులే ఏమాదనోద్యమ సంఘటనకు (వియత్‌కాంగ్) అయువుపట్టుగా వున్నారని కూడా ఈ విలేకరి వ్రాస్తున్నాడు.

వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పు తీసుకురావాలని ఈ సంస్థ తక్షణ కర్తవ్యంగా భావిస్తున్నది.

తజికిస్తాన్‌లో బౌద్ధ నాగరికత అవశేషాలు

మాస్కో, జూలై 7

సోవియట్ కేంద్ర ఆసియా రిపబ్లిక్ తజికిస్తాన్‌లో పాగిన్చిన త్రవ్వకాల్లో అత్యంత చారిత్రక విలువ కలిగిన బౌద్ధచిహ్నాలకు సంబంధించిన అవశేషాలను తజిక్ పురాతత్వ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

దక్షిణ తజికిస్తాన్‌లోని అర్తిక్ తేపేకొండపైన యిటీవల జరిగిన త్రవ్వకాల్లో అటి లావశేషాలు దయల్పడ్డాయి. అరవ శతాబ్దివరకూగానికి పేరుగల్గిన ప్రభువులానికి సంబంధించిన ఒక బౌద్ధ విహారంతాలూకు అవశేషాలుకూడా వాటిక్రింద ఉన్నాయి.

వాటిలో నిద్రిస్తున్న బుద్ధుని విగ్రహం. అతిశాంతంగా భద్రపరచబడిన ఘనమైన మూడు వందల శిల్పాలుకూడా. వాటి తాలూకు ధాతువులు, అందమైన శుద్ధ చిత్రాలు వాటిలో ఉన్నాయి.

తాజికిస్తాన్ పౌరాణిక కావ్యాల నిర్మాతలే యీ శిల్పాల్ని కూడా తయారుచేసివుంటారని చెప్పబడుతోంది. (ప్రాచీన ప్రాగేతిహాసకు నుండి దింపిన ఒక ఉత్తమ శిల్పకళాత్మకతా రిస్తాన్.)

ఆ బౌద్ధవిహారం మధ్య భాగం చుట్టూ 17 మీటర్ల పొడవుగల ఒక అర్చి కూడా వున్నట్లు కనుగొనబడింది. అది ఒక స్తూపం. దానిపైన చాలా అందంగా బుద్ధుని కిరీటం తీర్చి దిద్దబడింది.

భారతదేశం మొదలు బౌద్ధచిహ్నాలకు సంబంధించి మొదట అవశేషాలూ వీటి లైపుళ్ళు అత్యంత ఉత్తమంగా వుంటాయి.

జిల్లాపరిషత్తుల్లో కలెక్టర్ల పెత్తనం

పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య సమర్థన

గిద్దలూరు జూలై 7

వైదిక సంస్థలను క్రమేణా యితరశాఖల కార్యాలు సమర్థవంతమే ప్రభుత్వ విధానం అయితే ఇందులో తొందరవాటుతగదు అని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్యగారు నేడిక్కడ కర్నూలుజిల్లా పంచాయతీరాజ్ సమ్మేళన సభలో చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన ఎంపీ శ్రీ రాజ్ ఛేబర్ అధ్యక్షులు శ్రీ వెంకటరావుగారు జిల్లా పరిషత్తుల్లో కలెక్టరుకు విస్తృతాధికారాలు గుర్తించి చేసిన సవరణను ప్రస్తావించి కొన్ని రాష్ట్రాల్లో కలెక్టర్లకు జిల్లా పరిషత్తులలో ప్రమేయం లేకుండా చేయడం జరిగిందనీ, అక్కడ వాటి పని అతి సంతృప్తికరంగా లేనట్లు తెలిసిందని మంత్రి చెప్పారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థలో కొన్ని తీవ్ర లోపాలు జరుగుతున్నా అవ్యవస్థను రద్దుచేసే సమస్యలేదని ఆయన స్పష్టం చేశారు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభను ప్రారంభిస్తూ, పంచాయతీ వ్యవస్థద్వారా భారతీయ ప్రజాస్వామ్యానికి గట్టి పునాదులేర్పడ్డవని చెప్పారు.

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పంచాయతీరాజ్, రెవిన్యూ వ్యవసాయశాఖల కార్యకలాపాలలో యితోధికి సమన్వయం వుండాలని హితవు చెప్పారు.

పంజాబ్ కాంగ్రెసు వుమ్మడి రాజీనామాలు

శ్రీ సంజీవ రెడ్డి ఫలితం?

ఢిల్లీ, జూలై 7

పంజాబులోని మంత్రివర్గీయులు, రాష్ట్ర కాంగ్రెసుకమిటీ నాయకులు మధ్య, పూర్తిగా విభేదం కుదిరిందని కేంద్ర హోం మంత్రి శ్రీ జి. యల్. నందా నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ తన పట్ల తిరిగి విశ్వాసం చిహ్నం చూపుతోవలసిన అవసరం లేదని తాను కలుసుకున్న అధికారులకు కాంగ్రెసువారు తెలియజేశారని కూడా ఆయన తెలియజేశారు

పంజాబు రాష్ట్ర కాంగ్రెసు నాయకులకు, మంత్రివర్గీయులకు మధ్య సంబంధాల్ని పునర్నిర్మించడం కోసం శ్రీ నందా ఢిల్లీలో గత రెండు రోజులుగా ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. నేటి ఉదయం కూడా ఆయన కొంతమంది రాష్ట్ర కాంగ్రెసువారినీ, మంత్రి వర్గీయుల్ని కలుసుకున్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులు, మంత్రివర్గ సమితి ప్రతినిధులు అనధికార సమావేశంలో మంత్రులు, కాంగ్రెసు శాసనసభ్యులు, రాష్ట్ర కాంగ్రెసు పక్షాల విభేదాలుగూర్చి కొన్ని కర్తవ్యాలు కూడా తీసుకున్నామనీ, పరిస్థితి సర్దుకుంటుందనీ తెలియజేశారు.

మంత్రులు, శాసనసభ్యులకోసమే అందరు కాంగ్రెసువారు మూడు సూత్రాలు అవాగగా తమ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని నిర్ణయించబడిందని శ్రీ నందా తెలియజేశారు. ఒకసారి నిర్ణయించినతర్వాత క్రమశిక్షణతో ఆ కర్తవ్యాన్ని అమలు జరపాలనీ, కాంగ్రెసు సభ్యులూనూ కాంగ్రెసు శాసనసభా పార్టీగాను మంత్రివర్గం పూర్తి సమైక్యతతో ఆంతరంగికంగా చర్చలు జరపాలనీ, పరిపాలనా విషయాలలో కాంగ్రెసు సభ్యులూగాని, శాసనసభాసభ్యులు గాని తోక్కం చేసుకోరాదనీ కూడా నిర్ణయించడం జరిగిందని శ్రీ నందా తెలియజేశారు.

శాసనసభలోని యితరత్రాగాని పక్షసభ్యులను, పార్టీ శ్రేయస్సుకు హానికలిగించే విధంగా విమర్శించరాదనీ, అభిప్రాయభేదాలు పార్టీలో వలే చర్చించాలనీ ఒక క్రమశిక్షణా నిబంధనావళిని కూడా ఆ సమావేశం రూపొందించిందని ఆయన తెలియజేశారు.

ముఖ్యమంత్రి ఎన్నికల విధికి వచ్చాయి చేసిన రు. 3 లక్షలను అనుసరించాలని రాష్ట్ర కాంగ్రెసు నాయకులు చేసిన ఆలోచనపై, ముఖ్యమంత్రి అదినరికాదని, ఆ విధికి ఆక్షేపాలు వున్నాయని తెలియజేశారు కూడా శ్రీ నందా తెలియజేశారు. ముఖ్యమంత్రతనకు చూపించిన ఆక్షేపాలు సంతృప్తికరంగా వున్నాయనికూడా హోం మంత్రి తెలియజేశారు.

వీటికి చారిత్రక ప్రాధాన్యంకూడా ఎంతో గలదని ఇటీవల ఆ ప్రాంతం సందర్శించడానికి వెళ్ళిన యిద్దరు భారత పురాతత్వ పరిశోధకులు అభిప్రాయం వెలిబుచ్చారు.

ధర్మరోని జాతీయ ప్రదర్శనశాలలో కేంద్ర ఆసియా పురాతత్వవస్తు విభాగంలో మ్యూరేటస ప్రొఫెసరు బెర్నీ, కాశీ విశ్వవిద్యాలయంలోని ఇతిహాసకళాశాల డైరెక్టరు శ్రీ ఎ. కె. నారాయణ్ ఆ అవశేషాలు చారిత్రక ప్రాధాన్యతకై తజికిస్తాన్ పురాతత్వ శాస్త్రజ్ఞులతో దర్యాప్తు జరిపారు.

ఆసియా భూభాగం లోని కేంద్రప్రాంతంలోని ప్రజల మధ్య వుండే సాంస్కృతిక సంబంధాలు, బుద్ధిజం వ్యాప్తి, దాని చారిత్రక ప్రాధాన్యం మొదలుగాగల విభిన్న సమస్యలను ప్రస్తుత వెలికితీసు జరిగిన పురాతత్వ శిబిరాలు పరిష్కారమార్గం చూపుతాయి. ఎంతగానో తోడ్పడ గలవని ప్రొఫెసరు బెర్నీ తెలియజేశారు.

ఎర్నాకులం సమీపంలోని హిందూస్థాన్ యంత్ర ఎడిటాల ఫ్యాక్టరీలో తయారయిన హైస్పీడ్ లేత్ మ్యూజియంకు ఎగుమతి అవుతుంది.

"విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు వ్యతిరేకిని కాను"

నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 7

విశాఖపట్నంవద్ద 5 వ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనను తాను వ్యతిరేకించనని, హైదరాబాదుకూడా చిన్న ఫ్యాక

గోదావరి సెంట్రల్ డెల్టా ఆయకట్టులో 5వ వంతు మించిసాగుకానిదుస్థితి

వర్షాభావంవల్ల, కాలువలలో నీటికొరతవల్ల 2 లక్షల 50 వేల ఎకరాలకు, 50 వేల ఎకరాలలోమాత్రమే ఇంతవరకువూడ్పులు

80 రోజులుగా నిల్చిపోయి ముదిరిపోతున్న ఆకుమళ్లు: ఇందుకు తోడు ఎరువుల కొరతతో రైతాంగం ఇక్కట్లు

(విశాలాంధ్ర విలేకరి)

మల్కిపురం, జూలై 7

వర్షాభావంవలన, గోదావరి కాలువలలో నీరు అందకపోవడంవల్ల గోదావరి సెంట్రల్‌డెలా ఆయకట్టు 2 లక్షల 50 వేల ఎకరాలకుగాను ఇంతవరకు 50 వేల ఎకరాలకు మించి సాగుబడి కాలేదు. నారు మళ్లు 80 రోజులుగా నిల్చి ముదిరిపోతున్నాయి. దీనికి తోడు రసాయనిక ఎరువులు సక్రమంగా ఆందక బ్లాక్ మార్కెట్‌లో హెచ్చు ధరలకు కొనలేక రైతాంగం తలలుబట్టుతున్నారు. ఈ అన్ని కొరతలవల్ల ఈ యేడు పంట ఎనిమిది అణాలకంటే మించదని భయపడుతున్నారు.

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా సెంట్రల్ డెల్టా అయిన రాజోలు, అమలాపురం, కొత్తపేట తాలూకాలలో దాదాపు 2 లక్షల 80 వేల ఎకరాలు ఆయకట్టు ఉంది. వర్షాలు పడక గోదావరిలో నీరు పుష్కలంగా లేక ఇంతవరకు 50 వేల ఎకరాలకు మించి వూడ్పులు జరుగక రైతాంగం ఆందోళనచెందుచున్నారు.

ఈ ప్రాంతంలో మే 25 నుండి జూన్ 1 వ తేదీవరకు అంటే ఎర్లీ బనంగి నెప్టెంబరు మొదటి వారంలోనే కోతకు వచ్చేవంట. జూన్ 1 వ తేదీ లగాయతూ జూన్ నెల 10 తేదీవరకుఅంటే పెద్ద బనంగి నెప్టెంబరు నెలాఖరువరకు కోతకు వచ్చే మంద జూన్ 10 లగాయతూ 25 నాటికి నల నీటికి ఊడ్చే అక్కుళ్ళు ఊడ్పులు పూర్తి అయ్యేవి.

పై పంటలకు నాయమళ్ళు ఏప్రియల్ 15 వ తేదీనాటికే వేయబడినాయి. నేటివరకు వర్షాలు లేనందువల్ల, జూలై 1 వ తేదీవరకు 6 వ వంతుకంటె గోదావరి నీరు సరవరాగాన దువల్లు పై తేడీలలో వాల్లు నడవలసిన నారు దారుణ 80 రోజులుగా నారుమళ్ళలో ఉండిపోయింది.

భూస్వాముల దౌర్జన్యాలు

నీరు లేక ముదరఆకు చుట్టు ఎండిపోవటం, ఆకు ముదిరి కిణుపులు వేయుట జరిగింది. లేత ఆకు మళ్ళకు నీరు లేకపోవుట వంటివించుచుంటాయి. ఇది రైతాంగానికి దాల ఆందోళన కలిగించుచున్నది.

కొద్దిగా నీరుపారుతూయు పే పలుకుబడి గల్గిన భూస్వాములు దమాయించుట ద్వారానూ, దౌర్జన్యంగానూ నీరు కాజేస్తున్నారు.

ఉదాహరణకు రాజోలు తాలూకా గుడిమూలకు చెందిన, పేరొందిన కాంగ్రెసు భూస్వామి పశ్చిమటిప్పిలో ఒక హరిజన రైతు గూడతో నీరు తోడు కొనుటకు ప్రయత్నం చేస్తూయుంటే ఆగ్రహం చెంది అతనిపై దౌర్జన్యం జరిపారు.

ఈ విధంగా భూస్వాములు వచ్చేనీరంతా తమ చేలకు నీరు పూర్తిగా తడవనిదే ఏ రైతు ఒక్కనీటి తొట్టుకూడా పెట్టుకొనక నీయక భోదపడం మామూలు. అయినా ఉద్యోగుల్లా నోరుమెదపరు. పైపెచ్చు యిక నీటి ఎద్దడివి ఉపయోగి చుకొని ఉద్యోగస్తులు మామూళ్ళు పేరుతో రైతాంగం దగ్గరనుండే మొత్తాలకు హద్దూ, అదుపు లేకుండా పోయింది.

ఎరువుల కొరత

ఒక వైపు నీరు లేక రైతాంగం పడుచున్న అవస్థలు ఇలాయుండగా, ఇక రసాయనిక ఎరువుల లభ్యతకాక పడవలసిన బాధ మరీ దారుణంగాయుంది.

రసాయనిక ఎరువులతో సూపర్‌ఫాస్ఫేటు తప్ప మిగిలిన అమోనియం సల్ఫేట్, కాల్షియమ్ అమోనియా నైట్రేట్, యూరియా మొదలగునవి కంట్రోలు రేటుకు గవర్నమెంటు ద్వారా సరవరా గావలసియున్నవి.

గత సంవత్సరం కావలసినదానిలో సగం మాత్రమే ఎరువులు ప్రభుత్వం సరవరా చేసింది. బందుపిని, ఆకతి పక్షపాతం. అదనపు ధరలకు అమ్ముకోవటంలాంటి దుర్లక్షణాలన్నీ ఎద్దులపిడిగాసాగిపోతున్నాయి వీటి ఫలితంగా నష్టపోతున్నది. ఇబ్బందులకు గురి అవుతున్నది సామాన్య రైతాంగమే.

లభ్యమయ్యే కొద్ది ఎరువులూ భూస్వాములకే

ఈ విషయంలో సామాన్య రైతాంగం దృష్టికి వచ్చేవరకే భూస్వాములు ధనిక రైతాంగం ఆత్యధికంగా ఎరువులకొరకు ధరఖాస్తులు పెట్టుకొన్నారు. సమితులలో అధికారం దలాయించేది. పలుకుబడి కలిగిపు దేకీ, పక్షపాతంగా భూస్వాములు, ధనిక రైతాంగానుక ఈ వస్తువుని కూడా తామే స్వాధీనికి వినియోగించుకొనితమ ధరఖాస్తులనుమంజూరు చేయించుకొని ఎరువుల కాజేశారు. లేక సామాన్య రైతాంగం పెట్టుకొన్న ఎరువుల అప్పుల ధరఖాస్తులు వచ్చేవరకే కంట్రోలు రేటుకు అందచేయవలసిన ఎరువులు లేవు. రూలు ప్రకారం ధరఖాస్తుదారులకు ఎరువులు సరవరా చేయాలేగాని డబ్బు రూపంగా అప్పు యివ్వరాదు. అందువేత సాధారణంగా మార్కెట్టులో బహిరంగంగా బస్తా, 16 రు. దొరుకుతున్న సూపర్ ఫాస్ఫేటును బస్తా రు. 10/ లు. దొన్నుని వర్తకుల దగ్గరకొని నోరులేని సన్నకారు రైతాగానికి సమితివాడు అంటగట్టారు. గతిలేక ప్రతి బస్తాకు 3/- రూపాయలమెమ్ము వరేటు వెచ్చించి సామాన్య రైతాంగం ఎరువును పొందవలసి వచ్చింది. అదనంగా గుంటన సొమ్ముకూడ పుస్తకం అనుకున్నారు. ఏమవుతుందో ఎవరికి తెలియదు.

అంతులేని బ్లాక్ మార్కెట్

కాల్షియమ్ నైట్రేట్ 50 కిలోల బస్తా జరిదు రూ 16-10 లు కంట్రోలు రేటుకాగా 21 రూపాయలవరకు; 50 కిలోల యూరియా బస్తా రూ. 33-00 లు కంట్రోలురేటు వుండగా రూ. 55-00 లు; అమోనియం సల్ఫేటు

రాజమండ్రి 22 వార్డు అనారోగ్యస్థితి

మున్సిపల్ అధికారులకు యువజన మహాసభ విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 7

"రాజమండ్రి 22వ వార్డులో పారిశుధ్యం హైస్కూలుపైనుండి రైలుకట్టవరకు వున్న డ్రైనేజిపై సిమ్మెంటి స్లాపులు లేనందున పడుచుకుంటున్న పిల్లలు ఆ డ్రైనేజీలో పడిపోతున్నారు ఒక పిల్లవాడు డ్రైనేజీలోపడికొట్టుకుపోయారు. ఆలాగే రెడ్డిపేటవద్దనున్నరైలు కట్ట నుండి మలమూత్రాదులు ఈ డ్రైనేజీగుండా - రావడం మూలంగా అవుట నివసిస్తున్న ప్రజలు అనారోగ్యంతో బాధపడుచున్నారు గనుక ప్రతిరోజూ డ్రైనేజీకి ఫినాయిల్ వగైరా దల్చవలసి, డ్రైనేజీ పైస్లాబు నిర్మాణం చేయాలని మున్సిపల్ అధికారులను ఈ మహాసభ కోరుచున్నది" అని రాజమండ్రి 22 వవార్డు యువజన ప్రథమ మహాసభ తీర్మానించింది

ఈ మహాసభ జూలై 4 న శ్రీ పొట్టి శ్రీరాములు (గ్రంథాలయ హాలులో పట్టణ యువజన సంఘాధ్యక్షులు శ్రీ కొయ్యూరు అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది.

సమావేశానికిముందు యువజన పతాకను డాక్టరు కొరివిపాటి రామారావు ప్రతిష్ఠించారు

జిల్లా యువజన సంఘ నాయకులు శ్రీ నల్వారపు చెలారావుగారు సభను ప్రారంభించారు. శ్రీ పడాల రామారావుగారు మాటాడారు

శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి నివేదికను సమర్పించారు. శ్రీ ఎస్. ఎ. చారిగారు అధ్యక్షులుగా. శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి ప్రధాన కార్యదర్శిగా నూతన కార్యవర్గం ఎన్నికైంది.

తీర్మానాలు

గోదావరినదిపై బ్యారేజీ నిర్మాణం తక్షణం ప్రారంభించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చుటకు అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంస్థలు, ఆందోళన పాగిండవలసిందిగాను. రోజురోజుకు ధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నందున చౌకడిపోల ద్వారా నిత్యజీవితావసర వస్తువులను ప్రభుత్వం అమ్మించాలని నియత్రణంపై అమెరికా జరుపుచున్న దాడులను అంబేద్కరు ప్రభుత్వం వెంటనే డిక్రీలను విడుదల చేయాలని కోరుతూను సభ తీర్మానాల నామోదించింది.

వార్డులో రైట్లు సరిగా వెలగడంలేదనీ రైలుకట్ట ప్రాంతంలోని బంటా గోతులను పూడ్చివేయాలనీ, పెద్దనాగుల పేటలో కొళాయిలు వేయాలనీ, పాల్‌టాక్‌లో గ్రంథాలయాన్ని నిర్మించాలని మున్సిపల్ అధికారులను కోరుతూ తీర్మానించారు. (సం.)

మున్సిపల్ కార్మిక మహాసభకు రాజమండ్రి ప్రతినిధులు

రాజమండ్రి జూలై 6

గుంటూరులో ఈ నెల 10, 11 తేదీలలో జరిగే రాష్ట్ర మున్సిపల్ కార్మిక మహాసభకు 14 మంది ప్రతినిధులను పంపవానికిరాజమండ్రి మున్సిపల్ వర్కర్సు యూనియన్ సమావేశం తీర్మానించింది.

సమావేశం మొన్న యూనియన్ కార్యాలయంలో అధ్యక్షులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతను జరిగింది.

లోగడ రాజమండ్రిలో రెండు సార్లు రెండు నలభై మందికి అదనపు ఉద్యోగులను మునిసిపల్ కౌన్సిల్ మంజూరుచేయా తీర్మానం చేసిందనీ, ప్రస్తుత కార్యదర్శి అందరు లో ఒక నలభై మందిలో ముప్పై ఆరుమందిని మాత్రమే నియమించి మిగతా నలుగురికి ఇంతవరకూ వుద్యోగాలు వేయలేదని, రెండో నలభై మందికి వుద్యోగాలు వేయడానికిబదులు ఏవో సాకులుచెప్పి ఆపార్థాలు చెప్పడం జరిగిందనీ, ఈ విషయం వెంటనే మునిసిపల్ కార్మికులు ఆందోళనచేసి ఆ వుద్యోగాలను వెంటనే వేసేలా కృషిచేయాలనీ కోరారు

కార్యదర్శి శ్రీ మువ్వాల చిన అప్పలస్వామి, ఆనరరీ జిల్ శ్రీ వరదా బ్రహ్మానందం గారలు స్థానిక సమస్యలపై ప్రసంగించారు.

సమావేశ ప్రారంభంలో కార్మిక నాయకులు శ్రీ టి. వి. విరబ్రాలు మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు

ప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక సహాయం ఎనిమిది రూపాయలు ప్రస్తుత ధరవరల కెంతమాత్రమూ అనుగుణంగా లేదనీ మొత్తం సమస్యలపైన ఒక మెమొరాండం మున్సిపల్ కార్యదర్శికిఇవ్వాలనీతీర్మానించారు.

కరీంనగర్ ప్రతినిధులు

గుంటూరులో జరుగనున్న రాష్ట్ర మునిసిపల్ కార్మిక మహాసభకు ప్రతినిధులుగా కరీంనగర్ మున్సిపల్ కార్మికసంఘం నుండి అయిదుగురిని ఎన్నుకున్నారు. సమావేశానికి డాక్టర్ వెంకట్రామారావు అధ్యక్షత వహించారు.

సాలూరునుండి

సాలూరు మున్సిపల్ వర్కర్సు యూనియన్ సమావేశమై గుంటూరులోజరుగు రాష్ట్రమహాసభకు ప్రతినిధిగా యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రంపి పరమేశ్వరరావును పంపించుటకు నిర్ణయించారు.

పెద్దాపురం చేనేత సొసైటీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల, వారి మిత్రుల విజయం

మిరిట్సు పుస్తకం లాగుకొని, అలరిచేయ ప్రయత్నించిన పోటీపార్టీవారి చర్యల వైఫల్యం

పెద్దాపురం జూలై 7

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం చేనేత సొసైటీ డైరెక్టర బోర్డు ఎన్నికల్లో కమ్యూనిస్టులు. వారి మిత్రులు గెలిచారు ఈ ఎన్నికల్లో పోటీ పార్టీవారు బలకృతను నిరాకరించి మిరిట్సు పుస్తకం లాగుకొనుటకు జరిపిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

పెద్దాపురం చేనేత సహకార సంఘానికు మరల వారి ఓట్లు లెంపటి 181 వచ్చినవని 19 7 లో శ్రీ బళ్ల అప్పారావు (కమ్యూనిస్టు పేచీపెట్టి అల్లరి చేశారు మెజారిటీ బలపర్చిన పార్టీ) అధ్యక్షులుగా ఎన్నికైనారు. అప్పటికి 7 గురు సభ్యులు డైరెక్టర్లుగా ఎన్నికైనటు సొసైటీ సుమారు రూ॥ 10000 నష్టంలో ప్రకటించబడింది. దానితో తాము ఓడిపోయి వున్నది. స్వల్పముగా మాత్రమే పార్లమెంటు మరల కక్షతో సహాధ్యక్షులపై కలబడి మిరుట్సు పనిచేసేవారు. అప్పటి పరిస్థితిలోబట్టి పుస్తకం దొంగిలించాలని పోటీపార్టీవారు ప్రయత్నించారు కాని అది సాధ్యం కాలేదు.

పోటీ జనరల్ బాడీ

హాలులో నుండి వెళ్ళిపోగా, మిగిలిన కొద్దిమంది ఓటర్లతో మరొక పుస్తకం తెచ్చి, ఇంకొక జనరల్ బాడీ జరిపి ఇంకొక డైరెక్టర్ పోస్టు ఎన్నికైనట్లు ప్రకటించుకొని పోటీ పార్టీవారు ఊరేగినారు, గురూపాను లోపచేసుకొని సొసైటీ తెరవకుండా చేయాలన్న ప్రయత్నం విఫలమైంది. ఇటీవలికి తిరిగి సంతకాలు చేయించుకొని యింతమంది తమకు హాజరైనారని చెప్పుకొనుచున్నారు ఆసీకు గురూపాన్తా దోర మల్లికార్జునరావు వారి లోపు అయి సభ్యుల ఎక్కువగా రికిషను, సభ్యుల జాబితా పుస్తకము నోటీసులు అందిన తరువాత పిన సంవత్సరాలిస్తులు. మొత్తమను అధ్యక్షుని అనుమతి లేకుండా పత్రికలకు యిచ్చి వేసినారు. ఇందుగురించి పై అధికారులకు తెలియజేసియున్నారు.

ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ పి. ఎస్. పి సిట్కు సొసైటీగ్రూపువారు కలిసి పోటీ చేశారు.

డైరెక్టర్లుగా ఎన్నికయినవారు శ్రీ నక్కిన సంగాలు (అధ్యక్షులు), శ్రీ జానిన తవుటయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ కాకర అప్పలస్వామి, శ్రీ బట్ట బాసిరాజు, శ్రీ గోరు సోమరాజు శ్రీ లంగం మరిదయ్య, శ్రీ యర్రం రామలింగంగారు (సం. వి.)

పెద్దబ్రహ్మదేవంలో నాటక పోటీలు

పెద్దబ్రహ్మదేవం, జూలై 7

తూర్పుగోదావరిజిల్లా కాకినాడ తాలూకా పెద్దబ్రహ్మదేవంలో 1965 ఆగస్టు 30 వ తేదీనుండి సెప్టెంబరు 7 వ తేదీ వరకు వ్యక్తిగత వార్షిక నాటక పోటీలు స్థానిక యువకుల బృందమువారిచే నిర్వహించబడుతాయి. ఇవి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నాటక సమాజములవారు పాల్గొనవచ్చును. సాంఘిక నాటకములు మాత్రమే పాటించు తీసుకొనబడతాయి. ఉత్తమ నటీ నటులకు విలువైన బహుమతులు ఇవ్వబడతాయి. ఎవరు పాల్గొనదలచినవారు ఇంకను కొన్ని రోజులకు "శ్రీ మలకల పరంధామ ప్రధాన కార్యదర్శి యువ కళాబృందం పెద్దబ్రహ్మదేవం" అని వ్రాయవచ్చును.

హైవేస్ పనివారల ఇంక్రిమెంట్లు

కాకినాడ, జూలై 7

కాకినాడ డివిజన్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్మికవర్గ విస్తృత సమావేశం యిటీవల ద్రాక్షారామంలో శ్రీ ఎ. జానకి రామయ్య (రోడ్ ఇన్‌స్పెక్టరు)గారి అధ్యక్షతన జరిగింది. సమావేశమునకు డివిజన్‌లో అన్ని వైపున నుండి కార్యకర్తలు అధ్యక్షులు 25 గురు హాజరయ్యారు. కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తిగారు విపులమైన పని నివేదికను ఇచ్చారు

"హైవేస్ పనివారలు దాదాపు కాలంగా ఆందోళన సాగి గత నవంబరు 11-10-63 తేదీన ఇంక్రిమెంట్లు గూర్చి జి. ఓ. నెం 2050 (పి. డబ్ల్యు. డి.) స్థానం అయినా ఇంతవరకు అమలు పర్చలేదు ఈ మధ్య యూనియన్ చేసిన ఆందోళన ఫలితంగా రోడ్ వర్కర్లకు అమలు జరుపవలసినదిగా ఆర్డరు జారీచేసి కూడా హైవేస్‌శాఖలో పనిచేసే హెచ్చునుండిగా వున్న మజూరుకు అర్థరు జారీచేయలేదు. కాబట్టి బకాయిలకోసమే హైవేస్‌పనివారందరు వెంటనే ఇంక్రిమెంట్లు అమలు జరపాలని లేనిచో జూలై నెలలో ఆందోళనను తీవ్రతరం చేయాలి' అని తీర్మానించారు

డివిజన్ మహాసభ ఆగస్టునెలలో జరపాలని నిర్ణయించడమైనది.

రాజమండ్రిలో రాజసులోచన నృత్యం

రాజమండ్రి, జూలై 6

సువిద్వత్ హోమియోపతి వైద్యుడు జాతీయవాది కీ॥ శే॥ డా॥ జయసూర్యారావు కారం హైదరాబాదులో నిర్మించతోలేయ హోమియోపతి కాలేజినిర్మాణ సహాయార్థ హైదరాబాదు జయసూర్య స్మారక సభ ఆధ్వర్యాన నిన్నరాత్రి రాజమండ్రి గురుకులంలో నిర్వహించిన శ్రీమతి రాజసులోచన భరతనాట్యనృత్యదర్శనం జరిగింది

ఈ సందర్భంలో జరిగిన సభకు తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ అధ్యక్షతవహించారు

స్మారకసభ కార్యదర్శి శ్రీ యస్. కృష్ణారావు స్వాగతం పలికారు.

తూ గో జిల్లా సెషన్సుజడ్జి శ్రీ రామ్‌లాల్ కిషన్ డా॥ జయసూర్య చిత్రపటాన్ని ఆవిష్కరించారు

శ్రీ టి. రామారావు వందన సమర్పణ చేశారు.

పే కమిషన్‌కు ఆర్.ఎం.పి ల విజ్ఞప్తి

విజయవాడ, జూలై 7

రాష్ట్ర రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ వై. శౌరిరెడ్డి కార్యదర్శి జె ధర్మారావుగారు జూలై 2 న హైదరాబాదులో పే కమిషన్‌వారిని దర్శించి వీరి జీతములోకల వ్యత్యాసమును చూపించి వలసినదిగా కోరినారు.

ఇతర ప్రమత్తసిబ్బందివలె వీరికి కూడ తాత్కాలిక సహాయప్రాపిడి దవలసినదిగాను, నెలకు 220/- సహాయవేతనం యివ్వవలసినదిగాను మెమోరాండం సమర్పించినారు.

వాద్రసంఘ న్యాయసలహాదారుగా ఒక సంవత్సర కాలము శ్రీ వై. రామిరెడ్డి హైదరాబాదువారిని నియమించినారు.

వల్లపల్లి హత్యకేసు : నేర పరిశోధనశాఖచే విచారణ

చల్లపల్లి బహిరంగసభ అభ్యర్థన

చల్లపల్లి, జూలై 7

శ్రీ బత్తుల వెంకటేశ్వరు మరణ సందర్భంలో జరుగుతున్న పోలీసు స్థేషను వారోనం చిన నేరమును నిష్పక్షపాతముగా విచారణ చేయవలసినదిగాను, అట్లు జరుగుటకు ప్రాథమిక చర్యగా చల్లపల్లి పోలీసుస్టేషన్ మొత్తం స్టాఫును బదిలీచేసి ప్రత్యేక నేర పరిశోధక శాఖను ఏర్పాటుచేసి నేరమును న్యాయబద్ధముగా విచారణ జరిపించ వలసినదిగాను ప్రభుత్వవారిని కోరుచూ జూలై 6 న చల్లపల్లిలో పంచాయతీ సభ్యులు శ్రీ కోళ్ల సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో తీర్మానించారు. శ్రీయుతులు మాలెంపాటి రామధాన్యారావుగారు, మండ్ర గాసుబింగయ్య కాడు మూరి దేవసుందరంగారు బత్తుల వెంకటేశ్వరు మరణమునకు కారకులయిన చల్లపల్లి పోలీసుస్టేషనువారి చర్యను బహిరంగముగా వ్యతిరేకించారు. పేదవారికి జరుగు అన్యాయములను అరికట్టుటకు జరుగు ఎతి దర్యమును పొందుటకు తగిన చేయూత నీయవలసినదిగాను విజ్ఞప్తి చేశారు

తూర్పుగోదావరిజిల్లాలో సంగ్రామ సమితి నిర్మాణకృషి

రాజమండ్రి జూలై 7

రాజమండ్రి పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జూలై 4 న ఉదయం పొట్టి శ్రీ రాములు గ్రంథాలయంలో శ్రీ వాక తాతారావు అధ్యక్షతను జరిగింది.

ఇటీవల జరిగినరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నిర్ణయాలను శ్రీ ఎ. వి. రమణయ్య వివరించారు.

అనంతరం జూలై 18 న రాజమండ్రిలో తూర్పుగోదావరిజిల్లాలోని వివిధ కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేసి "సంగ్రామ సమితి"ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. దీనికై శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షులుగా, శ్రీ ఎ. రమణయ్య కార్యదర్శిగా ఒక ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు.

గోదావరినదికి పైభాగంలోని నారిగేషన్ పట్టాలను అతిక్రమించి, నడుపుటవలన అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పట్టికీ, నారిగేషన్ పట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించారు.

నిపుణుల కమిటీ వృత్తి చేసిన సిఫార్సులపై వెంటనే విశాఖపట్నంలో ఉన్నట్టు ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచూ, వెంటనే గోదావరినదిపై బ్యారేజి నిర్మాణం కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ మరొక రెండు తీర్మానాలు చేశారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ టి. వి విరబ్రాలు మరణానికి సానుభూతిపాన్ని వెలిబుచ్చుచూ కొద్ది క్షణాలు మౌనంగా నిలబడి జోహారు అర్పించారు. (వి. వి)

నటుని కుటుంబ సహాయార్థం ఏలూరులో నాటక ప్రదర్శన

ఏలూరు, జూలై 5

ప్రముఖ హాస్యనటుడు కీ॥ శే॥ గోబేరు సుబ్బారావుగారి కుటుంబ సహాయార్థం ఏలూరులో గోబేరు బ్రదర్సువారిచే 'పాపం పాపి' నాటకాన్ని ప్రదర్శించారు (వి.వి.)

వారి కుటుంబానికి ఆర్థికసహాయంచేసిన దాతలకు నాటకం ప్రదర్శించిన కళాకారులకు "తార" వత్తిక సంపాదకులు శ్రీ కపులూరి కృతజ్ఞత చెప్పారు. ప్రదర్శనకుముందు శ్రీ పైండా వెంకటరత్నంగారి అధ్యక్షతను సంతాప సభ జరిగింది.

ఈనాం రద్దు చట్టం జాయింటు సెలెక్టుకమిటీ ఖమ్మం రాక

ఖమ్మం, జూలై 7

ఇనాం రద్దు విషయంలో నియమించబడిన జాయింటు సెలెక్టు కమిటీ ఈనెల 8 వ తేదీన ఖమ్మం వచ్చినదనుకు వివిధ గ్రామాల నుండి వచ్చిన పేదప్రజలు తమ భూములకు పట్టాలు ఇస్తింపజేయవలసినదిగా కోరుచూ దరఖాస్తులు, సాక్ష్యములు ఇచ్చినారు. (వి. వి)

పే కమిషన్‌కు ఆర్.ఎం.పి ల విజ్ఞప్తి

విజయవాడ, జూలై 7

రాష్ట్ర రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ వై. శౌరిరెడ్డి కార్యదర్శి జె ధర్మారావుగారు జూలై 2 న హైదరాబాదులో పే కమిషన్‌వారిని దర్శించి వీరి జీతములోకల వ్యత్యాసమును చూపించి వలసినదిగా కోరినారు.

ఇతర ప్రమత్తసిబ్బందివలె వీరికి కూడ తాత్కాలిక సహాయప్రాపిడి దవలసినదిగాను, నెలకు 220/- సహాయవేతనం యివ్వవలసినదిగాను మెమోరాండం సమర్పించినారు.

వాద్రసంఘ న్యాయసలహాదారుగా ఒక సంవత్సర కాలము శ్రీ వై. రామిరెడ్డి హైదరాబాదువారిని నియమించినారు.

తూర్పుగోదావరిజిల్లా మెట్ట ప్రాంతాల్లో దుర్భిక్షం

రాజమండ్రి, జూలై 6

తూర్పుగోదావరి జిల్లా మెట్టప్రాంతాలలో వర్షాలులేక పోవడం వలన ముంగారు పంటలన్నీ పూర్తిగా నష్టపడ్డాయి తిండి గింజల సరఫరా కూడా లేక ప్రజలు కటకటలాడుతున్నారు

ఇట్టిపరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలనీ, ఆహారధాన్యాలను సరఫరా చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

లేగుంటపాడు పేదలకు తాలూకా వ్యాప్తంగా సహాయం

తాలూకా కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి

నెల్లూరు, జూలై 7

తూర్పాముల దౌర్జన్యాలకు గురియౌతున్న లేగుంటపాడు వ్యవసాయ కార్మికులకు తాలూకా వ్యాప్తంగా ప్రజలు సహాయపడాలని ఎజ్జప్తి చేస్తూ కోవూరు తాలూకా కమ్యూనిస్టు సమితి తీర్మానించి ది.

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం శ్రీ మల్లూరు చిన రమణయ్యగారి అధ్యక్షతన నెల్లూరులో జూలై 4 న జరిగింది. శ్రీ టి. వి. విరబ్రాహ్మగారి మరణానికి గాఢ సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

